# మర్రినీడ

"**సూ**డు ఎంకటేసరులూ! నా నో యిసయం సెప్తా, యిను! నువు సదూకున్నోడివి. సురకత్తి నాటోడివి. యవసాయం సేతగాదొని పొలం కవులుకి ఎట్టేసి నాను దానొంక మరి సూడక్కరనే దన్నావు. అంచాత యాపారంల దిగతా నంతావు. మరేటి అలీసం? ఎంటనే దిగీ!

"అంతే కాని మీ అయ్యనాగ బొకిలీసుగా దిరక్క

"మీ అయ్య యిసయం యేరనుకో!

"అడికేటి మయినరు బాబు. ఆ డెలా దిరిగీసినా సెల్లింది.

"మీ తాత సిమ్మాద్దిరిగోరు మీ అయ్య సేతల వొందెకరోల పొలం ఎట్టినారు.

"సిమ్మాద్దిరిగోరి కట్టారిజితం. సెవటోడిసి సంపాయించేరు. అదేటి అప్పనంగా రానేదు మరి.

" ఓరయ్య నీ సెవట బూఁవిలో కారిత్తే బంగారం పండుద్దిరా అనీవోరు!

"సెయ్యెత్తు జబరుగుండీవోరు! ఎర్రంచు పంచె సిలకట్టేసి మెడ సుట్టూ కండువా సుట్టి, కిర్రు సెప్పులు దొడిగి, సేతల కర్ర పట్టుకొని యీదిల ఎల్తే సేతులెత్తి దన్నా లెట్టీవోరు వూర్ల పెజ.

"పదూర్ల మోతుబరు! ఆరి సేతల అరొందమంది జీతగాల్లుండీవోరు.

"అరు ఆఁఅంతే అడిలిపోయేవోరు జనం.

"పనికి జడిసీవోరు గారు. సమయమొత్తె సిలకట్టెగట్టి పారట్టుకొని పొలంల దిగీవోరంటె పొద్దుగూకే వొరకూ వొంచిన నడుం ఎత్తీవోరు గాదు!

"నాగ లట్టుకుంటే సొమ్ములు సొమ్మగిలి నురగలు గక్కాల.

"పెజలకి కట్టమైనా సుకమైనా ఆదుకునీవోరు. పదూర్లల ఆ బావు(సేతుల మీద ఎన్ని లగ్గాలు సేయించేరు! ఆయన పాదాలకి మొక్కని జంట నేదనుకో.

'యవసాయం కన్నతల్లిలాటిది. దాన్నొగ్గీకురాని మీ అయ్యకు సిలక్కి సెప్పినట్టు సెప్పేరు. మీ అయ్యకు ఆరి మాట కాతర్నేదు.

"మీ అయ్య సిస్తనం నుండీ జలసాపురుషుడు. మొప్పొద్దుల మంచి సోకుసేసేవోడు.

"మనొంటికి మట్టివాసన గిట్టదనీవోడు.

"పట్నంల దిరిగీవోడు.

"మీ తాత సిమ్మాద్దిరిగో రిచ్చిన పొలంల మీ అయ్య సగం పొలం జలసా సేసీసినాడు.

"మీ అయ్య సేసిన గొప్ప నేటంటే పట్టనంల అరడజను మేడిల్లులు కట్టింసేసి మీ అన్నదమ్ములకి సెరికోటిచ్చేసినాడు.

"యీ పొద్దు ఆ టిలువ ఒక్కటీ పది లచ్చలు సేస్తాది.

"అల్ల యిసయా లొగ్గేయి. నువ్వేటి సేసినా పెద్దోల పేరు సెడనీక ఎంకటేసరులూ!

"అయినా ఎంకటేసరులు పేరెట్టుకున్నావు! యాపార యిసయాలు నీకు సెప్పే దేటిలే! తలెంట్రుకుల కాడ్నుంచీ అన్నీ యాపారవే(

"'నాను సెప్పే దేటంటే ఎరిగి మరిసి

'దాన్నెం' యాపారంజోలెల్లక.

"నాకు కాంపిటీసనని గాదు. నువ్వింకా సిన్నోడివి. ఆ పితలాటకోలు నువు పడనేవు.

"మరి నువు సేస్తన్నావు కాదేటి అనేవు?

"నా యిసయం యేరనుకో! నేను నాలుగేపారాలు సేస్తన్న. నిల్దీసుకోగల్ను.

"ఆ గుమ్మీల నువు దిగిసినావో మరి పైకి రానేవు.

"దాన్నెం యాపారవంటే యీడ రైతులకాడ సరుకు కొనీసి ఆడ మిల్లీకాడ అమ్మీడవనుకోకు.

"గల్లాపెట్టీ కాడ గణపతిలా కూకొని సేసే యాపారవనుకోక. ఆడికి మదుపులు నువు ఎట్టాల. సంచులట్టుకొని తిరగాల.

"ఆడికి నువు బేంకివోడి వన్నమాట.

"బేంకీవోడు నువు ఆపీసు టయాంల ఎల్తేనే యిస్తాడు.

"ఈడు నువు నీ పెల్లాంకాడ ఊసులాడతన్నప్పుడొచ్చిన్నా లేచెల్లి ఆడికి సొమ్ములియ్యాల.

"పొలంల దుక్కి దున్నిన కాడ నుంసీమొదలెడతాడు నీకాడ వోడకం.

"ఐతనోల కియ్యాల, దమ్ముల కియ్యాల, అకుపోతలకి ఎరువుల కియ్యాల, కోతలకియ్యాల, నూరుపుల కియ్యాల. అడి కల్లంల వొరికుప్పలకి నువు కాపుకాయాల!

"అమట్న అడి కల్లం సుట్టూ నువు కుంచం వొట్టుకొని దిరగాల.

"ఈడు మనకి కుంచాల గొలిస్తే అడ మిల్లీకాడ మనం కేజీల తుయ్యాల.

"రైతోడు మనకి కవ్వలు (పొల్లు) కొలీసీకుండా సూడాల.

కాటా కాడ కన్నేసి ఉంచాల. లేకుంటే కాటా గొలుసు లట్టుకునేవోడు కట్టకి పది కేజీలు కన్న వెట్టీగల్డు.

"ఇక వోనొచ్చినా, వొరదొచ్చినా మనవేనట్టపోత.

"వొచ్చిన సరుకు ఎంటనే మిల్లీకి తోలంగదా! మన గాదెల్లో యిడుకొని టయాంల మిల్లీకి దోలాల.

"నీకాడ సరుకు ఎలికలూ సిలికలూ దినీకుండా సూడాల!

"అంచాత ఎంకటేసరులూ! నువు సిన్నోడివి. సుట్టపోడివి. కట్టనట్టాలు నీకు యిడమరిసి సెప్పటం నాడూటీ! సెప్తన్నానని నువ్వేటీ అనుకోక.

"నువుదాన్నేం యాపారవే సెయ్యాలనేవు సెప్పు, నాను కోపరేసన్ సేస్త.

"కావాలనేవు నీకు నాలుగ్గాల్లు ఒగ్గేస్తా నువు సేసుకో!

"నేదూ, ఈ మతలాబులు నానుకాసుకోనేన నీవు నీకాడ సరుకు వోలు మొత్తం నానేదీసుకుంటా సెప్పు! "అ మిల్లీవోడి రేటే సేసుకో!

"నీకు కరుసులు నాబం.

"ఏటంటావు

"సుబం! ను వ్వెల్లిరా! రేపు పెందిలే మావోడు సొమ్ములట్టుకొస్తాడు."

"ఏటి సిమ్మా సెలంగోరు! అ బాబుని అదరగొట్టీసి తోలీసినారు?

"తమరు మర్రిసెట్టు నాటోరు, తవరి నీడన సేదదీరుదావనుకున్నోరు పాపం!

"మర్రిసెట్టునీడన ఏమొక్కా మొలవనీదని ఎరికనేదా బావుకి."

(ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక 13-12-1995) ✪